నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక


# తెలంగాణ జిల్లాలు





## ఎర్రబెల్లికి ఎదురులేదు

# బీఆర్ఎస్‌కు తిరుగులేదు..



## ఎర్రబెల్లి రాజకీయ మజిలి

- తెలుగుదేశంలో ఓనమాలు దిద్దుకొని...
- అనుభవాల మూటతో గులాబి వనంలో అడుగిడి గులాలిస్తున్న గంభీర స్వభావి
- ఒక్కసారి పరిచయమైన వ్యక్తిని ఎప్పుడు కలిసిన పేరుపెట్టి పలకరించే ఏకసంతాగ్రహి
- చిరునవ్వే ఆయన శైలి..
- నమ్ముకున్న కార్యకర్త, నేతకు భరోసా కల్పించే నేత
- ప్రజాసేవే పరమవధిగా పాటుపడే నిత్యకృషీవలుడు
- పేరులోనే దాగి ఉంది దయా గుణం..
- రెండు తెలుగు రాష్ట్రాల రాజకీయాల్లో పరిచయం అక్కర లేని రాజకీయ ఉద్దండు..
- ఓరుగల్లు ముద్దుబిడ్డ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు



**నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి-హైదరబాద్:**

మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు వల్లమాలిన ప్రేమ, అభిమానం, ఆయన ఎన్టీఆర్ స్థాపించిన తెలుగు దేశం పార్టీలో ఆయన ప్రాధ్బలంతో టీడీపీలో చేరి ఉమ్మడి వరంగల్ జిల్లాలో దయన్న అనతి కాలంలోనే తనద్కెన ముద్రవేసుకొని, కీలక నేతగా ఎదిగాడు. అంతేకాకుండ ఒక దశలో కాలనుగుణంగ ఆ పార్టీకి పెద్ద దిక్కుగా మారాడు దయాకర్‌రావు. ఆరు పర్యాయాలు శాసన సభ్యుడిగా, ఒక పర్యాయం పార్లమెంటు సభ్యుడిగా గెలుపొంది, డబుల్ హాట్రిక్ సాధించి ఓటమి ఎరుగని నేతగా దయాకర్ రావు పేరు తెచ్చుకున్నా డు. 1983లో తొలిసారి శాసన సభ్యులుగా పోటీచేసి ఓటమి సవిచూసి అనుభవాన్ని నేర్చుకున్నాడు. అనంతరం 1994లో తొలిసారి వర్ధన్నపేట నుండి శాసన సభకు పోటీ చేసి గెలు పొందాడు. వరుస విజయాలు సాధించి ఉత్తమ ఎమ్మెల్యేగా, ఎల్ల వేళలో కార్యకర్తలకు అందుబాటులో ఉండే నేతగా పేరుతెచ్చుకున్నాడు. అలాగే 2008 ఉప ఎన్నికలలో వరంగల్ సిట్టింగు ఎంపీ రవీంద్ర నాయక్‌పై విజయం సాధించాడు. వర్ధన్నపేట (జనరల్ ఉన్న సమయంలో) ఆ నియోజకవర్గం నుండి, అటు తర్వాత పాలకుర్తి నియోజకవర్గం నుండి గెలుపొందుతూ వస్తున్నాడు దయాకర్‌రావు. కేసీఆర్ రెండవ సారి ముఖ్యమంత్రి అయిన సమ యంలో దయాకర్‌రావు అంకితమైన ప్రజాసేవ, నిజాయితిగా రాజకీయ నేతగా ఎదిగొ స్తున్న ఎర్రబెల్లి దయాకర్‌రావును గుర్తించి రెండవ సారి ముఖ్యమంత్రి అయిన సందర్భంగా దయాకర్‌ను పార్టీలోకి ఆహ్వా నించి మంత్రివర్గంలో అవకాశం కల్పించా డు. ప్రజానేతగా ఎదిగి వచ్చిన దయాకర్‌రావు పంచాయతీ రాజ్ శాఖ, గ్రామీణ అభివృద్ధి, నీటి సరఫరా శాఖల మంత్రిగా పనిచేస్తు ఆ దవికి వన్నెతెస్తున్నాడు. అన్ని ప్రాంతాలలో మిషన్‌భగీరథ పథకం పేరుతో తాగునీరు, సాగునీరు అందిస్తు తన ముద్ర వేస్తుకుంటున్నాడు.

**ఎర్రబెల్లి రాజకీయ మజిలి..**

తెలుగుదేశంలో ఓనమాలు దిద్దుకొని.. అనుభవాల మూటతో గులాబి వనంలో అడుగిడి గులాలిస్తున్న గంభీర స్వభావి ఒక్కసారి పరిచయమైన వ్యక్తిని ఎప్పుడు కలిసిన మిగతా 2లో..

# ఎర్రబెల్లికి ఎదురు లేదు బీఆర్ఎస్‌కు తిరుగులేదు

(మొదటిపేజీ తరువాయి..)

పేరుపెట్టి పలకరించే ఏకసంతా గ్రహి

చిరునవ్వే ఆయన శ్కైలి.. నమ్ముకున్న కార్యకర్త,నేతకు భరోసా కల్పించే నేత.

ప్రజాసేవే పరమవధిగా పాటుపడే నిత్యకృషివలుడు.

పేరులోనే దాగి ఉంది దయా గుణం.

రెండు తెలుగు రాష్ట్రాల రాజకీయాల్లో పరిచయం అక్కర లేని రాజకీయ ఉద్దండు.

ఓరుగల్లు ముద్దు బిడ్డ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు.

మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు వల్ల మాలిన ప్రేమ, అభిమానం, ఆయన ఎన్టీఆర్ స్థాపించిన తెలుగు దేశం పార్టీలో ఆయన ప్రొద్భలంతో టీడీపీలో చేరి ఉమ్మడి వరంగల్ జిల్లాలో దయన్న అనతి కాలంలోనే తనద్కైన ముద్రవేసుకొని, కీలక నేతగా ఎదిగాడు. అంతేకాకుండ ఒక దశలో కాలను గుణంగ ఆ పార్టీకి పెద్ద దిక్కుగా మారాడు దయాకర్‌రావు. ఆరు పర్యాయాలు శాసన సభ్యుడిగా, ఒక పర్యాయం పార్లమెంటు సభ్యుడిగా గెలుపొంది, డబుల్ హాట్రిక్ సాధించి ఓటమి ఎరుగని నేతగా దయాకర్‌రావు పేరు తెచ్చుకున్నాడు. 1983లో తొలిసారి శాసన సభ్యులుగా పోటీచేసి ఓటమి సవిచూసి అనుభవాన్ని నేర్చుకున్నాడు.అనంతరం 1994లో తొలిసారి వర్ధన్నపేట నుండి శాసన సభకు పోటీ చేసి గెలుపొందాడు.వరుస విజయాలు సాధించి ఉత్తమ ఎమ్మెల్యేగా, ఎల్ల వేళలో కార్యకర్తలకు అందుబాటులో ఉండే నేతగా పేరుతెచ్చుకున్నాడు.అలాగే 2008 ఉప ఎన్నికలలో వరంగల్ సిట్టింగు ఎంపీ రవీంద్ర నాయక్‌పై విజయం సాధించాడు. వర్ధన్నపేట (జనరల్ ఉన్న సమయంలో)ఆ నియోజకర్గం నుండి, అటు తర్వాత పాలకుర్తి నియోజక వర్గం నుండి గెలుపొందుతూ వస్తున్నాడు దయాకర్‌రావు. కేసీఆర్ రెండవ సారి ముఖ్యమంత్రి అయిన సమయంలో దయాకర్‌రావు అంకితమైన ప్రజాసేవ,నిజాయితిగా రాజకీయ నేతగా ఎదిగొస్తున్న ఎర్రబెల్లి దయాకర్‌రావును గుర్తించి రెండవ సారి ముఖ్యమంత్రి అయిన సందర్భంగా దయాకర్‌ను పార్టీలోకి ఆహ్వానించి మంత్రి వర్గంలో అవకాశం కల్పించాడు.ప్రజానేతగా ఎదిగి వచ్చిన దయాకర్‌రావు పంచాయతీ రాజ్ శాఖ, గ్రామీణ అభివృద్ధి, నీటి సరఫరా శాఖల మంత్రిగా పనిచేస్తు ఆ దవికి వన్నెతెస్తున్నాడు. అన్ని ప్రాంతాలలో మిషన్‌భగీరథ పధకం పేరుతో తాగునీరు, సాగునీరు అందిస్తు తన ముద్ర వేస్తుకుంటున్నాడు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే కాకుండ వాటిని లబ్దిదారులకు అందిస్తు బీఆర్ఎస్ పార్టీ బలోపేతం అగుటకు తన వంతుకృషి చేస్తున్నాడు. అంతే కాకుండ పాలకుర్తి అసెంబ్లీ నియోజకవర్గంలోని కొన్ని గ్రామాల్లో ఎర్రబెల్లి ట్రస్ట్‌తో మంచినీరు ప్లాంట్లు పెట్టాడు ఆయా గ్రామాల్లో తాగు నీటి సమస్య తీరుస్తున్నాడు. వారి ఇతర అవసరాలను తెలుసుకొని ఎర్రబెల్లి ట్రస్టు ద్వారా, ఇంకా సాధ్యం కానిది ప్రభుత్వ పరంగా వారి సమస్యలు పరిష్కరిస్తూ నియోజకవర్గ ప్రజల్లో ధ్కెర్యాన్ని నింపి భరోసా కల్పిస్తున్నాడు. నిజమైన ప్రజనాయకుడు అంటే ఎరబ్రెల్లి దయన్న మాదిరిగా ఉండాలని నియోజక వర్గ ప్రజలు అనుకుంటున్నారు. అంతేకాదు దయన్న మళ్లి ఎన్నికల్లో మోజార్టీ గెలుస్తారనే అభిప్రాయం సర్వత్ర వినిపిస్తోంది. పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే కాకుండ వాటిని లబ్దిదారులకు అందిస్తు బీఆర్ఎస్ పార్టీ బలోపేతం అగుటకు తన వంతుకృషి చేస్తున్నాడు. అంతే కాకుండ పాలకుర్తి అసెంబ్లీ నియోజకవర్గంలోని కొన్ని గ్రామాల్లో ఎర్రబెల్లి ట్రస్ట్‌తో మంచినీరు ప్లాంట్లు పెట్టాడు ఆయా గ్రామాల్లో తాగు నీటి సమస్య తీరుస్తున్నాడు. వారి ఇతర అవసరాలను తెలుసుకొని ఎర్రబెల్లి ట్రస్టు ద్వారా, ఇంకా సాధ్యం కానిది ప్రభుత్వ పరంగా వారి సమస్యలు పరిష్కరిస్తూ నియోజకవర్గ ప్రజల్లో ధ్కెర్యాన్ని నింపి భరోసా కల్పిస్తున్నాడు. నిజమైన ప్రజనాయకుడు అంటే ఎరబ్రెల్లి దయన్న మాదిరిగా ఉండాలని నియోజక వర్గ ప్రజలు అనుకుంటున్నారు. అంతేకాదు దయన్న మళ్లి ఎన్నికల్లో మోజార్టీ గెలుస్తారనే అభిప్రాయం సర్వత్ర వినిపిస్తోంది.

## ఎవరెన్ని మాయమాటలు చెప్పినా ఎగిరేది గులాబీ జెండానే

- మండలాధ్యక్షులు రవీందర్ రెడ్డి
- గ్రామాల్లో జోరందుకున్న గులాబీ శ్రేణుల ప్రచారం



అమ్రాబాద్ (నేటి ఫోకస్‌న్యూస్)-నవంబర్ 7

ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం అమ్రాబాద్ మండలం మన్ననూర్ గ్రామంలోని బంజారా కాలనీలో మంగళవారం బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎవరెన్ని మాయ మాటలు చెప్పిన అచ్చంపేటలో ఎగిరేది గులాబీ జెండా నే అమ్రాబాద్ మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ శ్రీరామ్ నాయక్ అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రవేశపెట్టిన పథకాలను జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. మరింత అభివృద్ధి జరగాలంటే బి ఆర్ ఎస్ కు ఓటు వేయాలని కోరారు. గడపగడపకు ప్రచారం నిర్వహిస్తూ మ్యానిఫెస్టోలో ఉన్న ఆసరా పెన్షన్లు, కెసిఆర్ బీమా, రైతుబంధు సాయం తదితర పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ గెలుపునకు అందరం కలిసి శ్రమిద్దాం

- హ్యాట్రిక్ విజయాన్ని అందుకుందాం
- సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకేళ్తున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు
- నియోజకవర్గంలో ముమ్మర ప్రచారం చేపట్టిన గువ్వల బాలరాజు

ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్)-చారకొండ వెంకటేష్ నవంబర్7:

టిఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరు కలిసి శ్రమించుకుందాం, అచ్చంపేట గడ్డపై హ్యాట్రిక్ విజయాన్ని సాధించుకుందాం అని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. అచ్చంపేట నియోజకవర్గం బల్మూరు మండలం పరిధిలోని జినుకుంట గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల, కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మంగళవారం జన్మికుంట గ్రామంలో కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ.. త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో మళ్లీ సీఎం కేసీఆర్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవాలన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామాలలో తెలంగాణ ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు చేస్తున్న విషయం పై ప్రజల్లోకి తీసుకువెళ్లి ప్రతి ఒక్కరికి వివరించాలని కోరారు. గత ప్రభుత్వాలు చేసిన పని, గడిచిన తొమ్మిదిన్నర ఇళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు వివరిస్తూ సంపూర్ణంగా అవగా హన కల్పించాలన్నారు. ఏది ఏమైనప్పటికీ అచ్చంపేట గడ్డపై గులాబీ జెండా ఎగరడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశాడు. అదేవిధంగా ముచ్చటగా మూడోసారి హ్యాట్ విజయం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రచార కమిటీ అధ్యక్షుడు కరుణాకర్ రావు, ఎంపీటీసీ లక్ష్మీదేవమ్మ, గ్రామ పార్టీ అధ్యక్షుడు ప్రేమ్ కుమార్, నాయకులు విష్ణుమూర్తి, రాజులతో పాటు ప్రజా ప్రతినిధులు, పార్టీ యువ నాయకులు పాల్గొన్నారు.



## ఏఎన్ఎంపై చర్యలు తీసుకోవాలి

తొర్రూర్ (నేటి ఫోకస్‌న్యూస్)-నవంబర్ 07:

మండలంలోని అరిపిరాల గ్రామం సబ్ సెంటర్ పరిధిలోని అమర్ సింగ్ తండా దుబ్బ తండా గ్రామ పంచాయతీల ఏఎన్ఎం ఉమాదేవి పై చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామ ప్రజలు మంగళవారం జిల్లా కలెక్టర్ శశాంక, డిఎంహెచ్ఓ డాక్టర్ అంబరీశాకు ఫిర్యాదు చేశారు.ఈ మేరకు ఆయా గ్రామాల ప్రజలు మాట్లాడుతూ గత నాలుగు నెలలుగా తండాల్లోని ప్రజలకు అందుబాటులో ఉండకుండా చిన్నపిల్లలకు గర్భిణీలకు టీకాలు తీయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నం దున ఆమెపై చర్యలు తీసుకోవాలని ఈ విషయంపై పలుమార్లు మెడికల్ ఆఫీసర్ కు విన్నవించిన ఎలాంటి చర్యలు తీసుకోక పోగా మా పైనే సీరియస్ గా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు..తెలంగాణ ప్రభుత్వం పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించడానికి నిర్మించి సిబ్బందిని అందుబాటులో ఉండాలని చెప్తే అధికారుల ఆదేశాలను తుంగలో తొక్కి సబ్ సెంటర్ కు సకాలంలో రాకుండా ఇస్తానుసారంగా వస్తూ అందుబాటులో ఉండడం లేదని ఫిర్యాదు చేశారు.. ఇప్పటికైనా సంబంధిత అధికారులు గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్య అవసరాల దృష్ట్యా తగు విచారణ జరిపించి అధికారులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు వెంకన్న రమేష్,సురేష్, శోభన్,రఘుపతి, బాలాజీ, వీరన్న, మోహన్, హపావత్ సురేష్, విజయ్ కుమార్ మరో పది మంది ఉన్నారు.





# అమ్రాబాద్‌లో కాంగ్రెస్ ప్రచార జోరు

- ఒక్కసారి అవకాశమిచ్చి గెలిపించండి.. రుణం తీర్చుకుంటా
- డీసీసీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

**ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్)-చారకొండ వెంకటేష్ నవంబర్ 7:**



అచ్చంపేట నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచార జోరు స్పీడును పెంచింది. ఒక్కసారి ప్రజలు ఆశీర్వదించి అవకాశం ఇచ్చి చూడండి జీవితాంతం మీ రుణం తీర్చుకోవడానికి సిద్ధంగా ఉన్నానని నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షుడు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. మంగళవారం అమ్రాబాద్ మండలం పరిధిలోని జంగం రెడ్డిపల్లి, చింతలోని పల్లి, కల్ములోని పల్లి, తెలుగు పల్లి, ఎల్లమ్మపల్లి గ్రామాలలో వంశీకృష్ణ విస్తృత ప్రచారం చేపట్టారు. ప్రచారంలో ప్రజల దగ్గరికి వెళ్తూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను క్షుణంగా వివరిస్తూ ప్రజలకు తెలియ పరుస్తున్నారు. గడిచిన 9 నెలలు బీఆర్ఎస్ పార్టీ అన్ని ప్రజలను వర్గాల ప్రజలను నిలువు దోపిడీ చేస్తు కుటుంబ పాలన కొనసాగిస్తున్నారని ఆయన విమర్శించారు. అదేవిధంగా అచ్చంపేట లో ఒక నియంత పాలన కొనసాగిస్తూ ఈ ప్రాంతానికి నేనే రాజును, నేనే మంత్రిని, నేనే బటున్ని అన్న విధంగా వ్యవహరిస్తున్న తీరు ప్రజలందరూ చూస్తున్నారన్నారు. వలసవాదిని తరిమికొట్టే రోజులు దగ్గరపడ్డాయని అన్నారు. మీ అమూల్యమైన ఓటు చేతి గుర్తుకు వేసి కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్ మహాశయులను కోరారు. ఈ కార్యక్రమంలో అమ్రాబాద్ ఎంపీపీ శ్రీనివాసులు, జిల్లా ప్రధాన కార్యదర్శి కుంద మల్లికార్జున్, మండల పార్టీ అధ్యక్షుడు హరి నారాయణ, పార్టీ నాయకులు రాజ గోపాల్, సీఎం రెడ్డి, కొయ్యల శ్రీనివాసులు, యూత్ కాంగ్రెస్ నాయకులు కైరత్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు సంతోష్, ఆనంద్ గౌడ్, లడ్డు యాదవ్, ప్రభాకర్ లతోపాటు పార్టీ యువ నాయకులు పాల్గొన్నారు.

## పటాన్ చెరు కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి
# నీలం మధు ముదిరాజ్ నామినేషన్

- పత్రాలు సమర్పించిన ఆయన సతీమణి కవిత..

**ఉమ్మడి మెదక్ జిల్లా (బామిని రఘుపతి) నేటి ఫోకస్ న్యూస్-నవంబర్ 7:** సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నీలం మధు ముదిరాజ్ తన తొలి నామినేషన్ వేశారు. నీలం మధు తరఫున ఆయన సతీమణి నీలం కవిత ముదిరాజ్ నామినేషన్ పత్రాలను అధికారులకు సమర్పించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసుకున్న నీలం మధు ముదిరాజ్ రుద్రారం గణేష్ గడ్డలోని సిద్ధి గణపతి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితుల ముహూర్తం ప్రకారం మంగళవారం మంచి రోజు కావడంతో ఆలయ ప్రాంగణంలోనే నామినేషన్ పత్రాలపై సంతకం చేసి తన సతీమణి నీలం కవిత ముదిరాజ్ ద్వారా నామినేషన్ దాఖలు చేయించారు.






## పాలకుర్తి గడ్డమీద కాంగ్రెస్ జెండా
# ఎగురవేయడం ఖాయం

- ఝాన్సీ యశస్వినిరెడ్డి

**తొర్రూర్ (నేటి ఫోకస్‌న్యూస్)-నవంబర్ 07:**

పాలకుర్తి గడ్డమీద కాంగ్రెస్ జెండా ఎగురవేయం ఖాయమని పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి ఝాన్సీ యశస్వినిరెడ్డి అన్నారు. నియోజకవర్గంలోని తొర్రూర్ మండలం కొమ్మనపల్లి తండా, చింతలపల్లి, జీకే తండాల్లో గడపగడపకు కాంగ్రెస్, పల్లె పల్లెకు ఝాన్సమ్మ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బతుకమ్మలు, బోనాలతో మహిళలు ఆమెకు ఘన స్వాగతం పలికారు. ఆయా గ్రామాల్లో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఝాన్సీ యశస్వినిరెడ్డి మాట్లాడుతూ.. ఎర్రబెల్లి దయాకర్ రావుకు ఇక్కడి ప్రజలు మూడు సార్లు అవకాశమిచ్చారని, కానీ ఆయన నియోజకవర్గ ప్రజలకు చేసిందేమీ లేదని అన్నారు. మోసం చేయడంలో ఎర్రబెల్లి దయాకర్ రావును మించినవ్యక్తి లేరని ఆరోపిం చారు. దళిత బంధు, బీసీ బంధు, గిరిజన బంధు అంటూ ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. గత రెండు ఎన్నికల్లో డబుల్ బెడ్రూం ఇండ్ల పేర్లు చెప్పి అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ నాయకులు.. ఇప్పుడు గృహలక్ష్మి పేరుతో కొత్త డ్రామాకు తెరతీశారని విమర్శించారు. పేదలకు ఇండ్లు కావాలన్నా, ఇండ్లు కట్టించాలన్నా, రైతులకు మేలు చేయాలన్నా అది ఒక్క కాంగ్రెస్ తోనే సాధ్యమని అన్నారు. ఉద్యోగాల పేరు చెప్పి యువతీ యువకులను కేసీఆర్ ప్రభుత్వం వంచించిందన్న యశస్వినిరెడ్డి.. కాంగ్రెస్ ప్రభుత్వంలోనే నిరుద్యోగులకు న్యాయం జరుగుతుందని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో చేయని అభివృద్ధిని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఐదేళ్లలో చేసి చూపిస్తామని అన్నారు. రాష్ట్ర ప్రజలు బీఆర్ఎస్ కు రెండు సార్లు అవకాశమిచ్చారని, తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఈసారి అవకాశం ఇవ్వాలని కోరారు. తనకు ఎలాంటి వ్యక్తిగత స్వార్ధం లేదని, ప్రజలకు సేవ చేయడానికే తాను రాజకీయాల్లోకి వచ్చానని స్పష్టం చేశారు. తనను గెలిపిస్తే ప్రభుత్వం నుంచి వచ్చే నిధులతో పాటు తన జీతాన్ని కూడా నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేయడానికి ఉపయోగిస్తానని అన్నారు. గత మూడు దఫాలుగా దగాకోరు మాటలతో ప్రజలను మోసం చేస్తూ ఎర్రబెల్లి దయాకర్ రావు గెలుస్తున్నారని, ఈ సారి ఎర్రబెల్లిని పాలకుర్తి నుంచి తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. ఇంకా 24 రోజులు కష్టపడి తనను గెలిపిస్తే వచ్చే ఐదేళ్లు నియోజకవర్గ ప్రజలు, కార్యకర్తల కోసం పని చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సుంచు సంతోష్, వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, అమ్మపురం ఎంపిటిసి ముద్దం విక్రమ్ రెడ్డి, చింతలపల్లి సర్పంచ్ కాటం మల్లారెడ్డి, అచ్చిరెడ్డి, మహబూబ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గ్రామాల్లోని ప్రజలు తదితరులు పాల్గొన్నారు..





# అచ్చంపేటలో అభివృద్ధిని నోచుకోని

# సాయి నగర్ కాలనీ

## సంబంధిత అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టింపు లేదు



అచ్చంపేట (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి), ఆర్.భరత్-నవంబర్ 7:

అచ్చంపేట పట్టణంలోని సాయి నగర్ కాలనీలో శేఖరయ్య రైస్ మిల్లు వెనకవైపు భాగంలో ఉన్న ఇళ్ల మధ్యలో ఏరులై పారుతున్న మురుగునీరు, పట్టించుకోని సంబంధిత అధికారులు. ఎక్కడ ఏసినా గొంగిడి అక్కడే అన్న విధంగా ఇండ్ల మధ్యలో నుంచి పారుతున్న మురికి కాలువతో పాటు ముళ్ళ కంప చెట్లు, పొదలు నడుమ పందుల సైరా వీర విరాహం చేస్తుంన్నాయి. కాలనీ కౌన్సిలర్ తుంకరి నిర్మల బాలరాజును ఇట్టి విషయంపై ఎన్నిసార్లు విన్నవించిన పట్టించుకోవడం లేదని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. మీరు ఇతర ప్రాంతాల నుంచి వలస వచ్చినారు మీకు ఇక్కడ ఓట్లు లేవనీ దాటవేసుడు సమాధానం చెబుతున్నారని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. మీరు ఎక్కడి నుంచి వచ్చిన వలసవాదులు కాబట్టే మేము పనులు చేయించామని చెప్పుతున్నారని పేర్కొంటున్నారు. అభివృద్ధి చేయలేని కౌన్సిర్లు ఉంటుంది లేకుంటే ఏంది అని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా మున్సిపల్ చైర్మన్, మున్సిపల్ కమిషనర్ల కూడా అనేక సార్లు వినతిపత్రం ద్వారా ఎన్నిసార్లు విన్నవించిన పట్టించుకోవడం లేదంటున్నారు. సంబంధిత జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించి కాలంలో ఎదుర్కొంటున్న సమస్యను త్వరలో పరిష్కారించాలని కాలనీవాసులు కోరుచున్నారు.



## గులాబీ గూటికి ఎర్రంరెడ్డి తిరుపతిరెడ్డి



హైదరాబాద్ (నేటి ఫోకస్ న్యూస్)నవంబర్ 07:

బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో మంత్రి దయన్న అధ్వర్యంలో గులాబీ తీర్థం పుచ్చుకున్న టీపీసీసీ సెల్ కన్వీనర్ ఎర్రంరెడ్డి తిరుపతి రెడ్డి.ఈ సందర్భంగా ఎర్రంరెడ్డి తిరుపతి రెడ్డి మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం నిరంత రంగా కృషి చేస్తున్న పార్టీ బీఆర్ఎస్ అనీ,స్వరాష్ట్రం సాధించిన ఉద్యమ పార్టీయే అధికార పీఠాన్ని అధిష్టించి,బంగారు తెలంగాణ కు బాటలు వేస్తుందని,ఒకప్పుడు అభివృద్ధికి నోచుకోని తండాలు నేడు గ్రామ పంచాయతీలుగా రూపాంతరం చెంది గల్లీ గల్లీకి సిసి రోడ్లు,డ్రైనేజీలు, విద్య,వైద్యం ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తూ పేదల బతుకు జీవన ముఖచిత్రం మార్చే ప్రధాన ఎజెండాగా సాగుతున్న బీఆర్ఎస్ పార్టీకే ప్రజలు మరోసారి పట్టం కట్టబోతున్నరని,అందుకే వారు చేస్తున్న అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాల పట్ల ఆకర్షితులు అయి 500 మంది అంచరులతో పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు.





## గువ్వల బాలరాజు గెలుపే లక్ష్యం

అమ్రాబాద్ (నేటి ఫోకస్‌న్యూస్) నవంబర్ 7

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు గెలుపే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తున్నట్లు సార్లపల్లి గ్రామ సర్పంచ్ రాధమ్మ, డిప్యూటీ సర్పంచ్ చౌట మహేష్ అన్నారు. మంగళవారం అమ్రాబాద్ మండలంలోని సార్లపల్లి గ్రామంలో విప్ గువ్వల బాలరాజుకు మద్దతుగా నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గడప గడపకు తిరుగుతూ అభివృద్ధి సంక్షేమ పథకాలను గ్రామ ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి గువ్వల బాలరాజ్ గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు ఆంజనేయులు మరియు చందు, రాయుడు, వెంకటేష్, గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యమే మహాభాగ్యం

- డాక్టర్ రాజ్ కుమార్, హెచ్ఎం యాకయ్య

తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)నవంబర్ 07:

ఆరోగ్యమే మహాభాగ్యం అని ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలని డాక్టర్ రాజ్ కుమార్ కొమ్మనపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాయిపెల్లి యాకయ్య అన్నారు.. కొమ్మనపల్లి తండాలో ఏర్పాటుచేసిన ఉచిత మెడికల్ క్యాంపులో ఆవాస ప్రాంతంలోని ప్రజలందరికీ ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతతో పాటుగా వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని సూచించారు ఆరోగ్యవంతమైన శరీరంలో ఆరోగ్యవంతమైన మనసు ఉంటుందని ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తుతో ఉండాలని ఇంటి పరిసరాల్లో చెత్తాచెదారము నిలువ నీరు మురికి నీరు లేకుండా చూసుకోవాలని సూచించడం జరిగింది..ఈ కార్యక్రమంలో సర్పంచ్ పొడ్యా రమేష్ పంచాయతీ సెక్రటరీ లెనిన్ ఏఎన్ఎం శారద ఆశా వర్కర్ నీల అంగన్వాడి టీచర్ సునిత ఆయా గుమ్మీ ప్రజలు పాల్గొన్నారు.

## మాయమాటలు చెప్పే గువ్వలను

# ఇంటికి పంపించాలి

### బీజేపీ ఆధ్వర్యంలో అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూరుతుంది



ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రతినిధి (నేటి ఫోకసస్‌న్యూస్) -వెంకటేష్ నవంబర్ 7:

అచ్చంపేట అభివృద్ధి చేస్తానని ప్రజలకు, రైతులకు మాయమాటలు చెప్పి కాలయాపన చేసిన ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ఈ ఎన్నికల ద్వారా తగిన బుద్ధి చెప్పి ఇంటికి పంపించాలని బిజెపి నాయకులు అన్నారు. మంగళవారం అచ్చంపేట మండల పరిధిలోని నడింపల్లి గ్రామంలో భారతీయ జనతా పార్టీ నాయకులు ప్రచారంలో ప్రజల ద్వారా అనూహస్పందన వస్తుందన్నారు. బీజేపీ ప్రభుత్వం వస్తే మొట్టమొదటిగా బీసీ ముఖ్యమంత్రిని చేస్తుస్తుందన్నారు. బడుగు బలహీన వర్గాలు వారికి పెద్ద పీఠ%శీ% దక్కుతుందన్నారు. ఆచ్చంపేటలో బీజేపీ పార్టీ అభ్యర్థిగా సతీష్ మాదిగను గెలిపించుకోవాలన్నారు. మొదటగా పులిజాలలో ఆగిపోయిన కే యల్ ఐ కాలువ తవ్వి చంద్రసాగర్లో కలుపుతారన్నారు. ఈ కే ఎల్ ఐ కాల్వ ద్వారా రైతులకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. కేఎల్ఐ కాల్వ ద్వారా ప్రజలకు సాగునీరు అందిస్తానని గత పది సంవత్సరాల నుండి గువ్వల బాలరాజు ప్రజలను, రైతులను మోసం చేస్తున్నారని వారు యద్దేవా చేశారు. అచ్చంపేట నియోజకవర్గ ప్రజలు మీ ఓటు ద్వారా తగిన బుద్ధి చెప్పాలని ప్రజలకు వివరించడం జరిగింది. ప్రజలలో బిజెపికి అనూహా స్పందన వస్తుందని, కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తామని ప్రజలే చెప్పడంతో జరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు వివరంగా చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాకాసి దేవేందర్ రెడ్డి, బూత్ అధ్యక్షుడు అంజి యాదవ్, కాశీం ముదిరాజ్, గణేష్ యాదవ్, సురేష్, పవన్, శ్రీకాంత్, ఉదయ్, బన్నీ శివాజీ,లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.